


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## నిజామాబాద్
## కామారెడ్డి

సోమవారం 5 జనవరి 2026 4 పేజీలు



# పట్టణంలో పట్టు ఎవరిది..?




- మున్సిపల్‌లో పాగా కోసం పార్టీల ఎత్తులు
- సర్పంచుల ఫలితాలతో పట్టణంలో నాయకుల పర్యటనలు......
- కేడర్‌ను కాపాడుకోవడంలో జోరుగా పార్టీల ప్రయత్నాలు
- సిద్ధమవుతున్న ఆశావాహులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్రంలో గత రెండేళ్ల క్రితం సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికలు సర్పంచుల పదవీ కాలం ముగిసిన రెండేళ్ల వరకూ ఎన్నికలు నిర్వహించలేదు. అలాగే ఈ జనవరిలో మున్సిపల్ పాలక వర్గాల గడువు ముగిసింది. దాదాపు ఏడాది కావస్తోంది.మరో వైపు ఎంపిటీసి, జడ్పీటీసీల గడువు సైతం ముగిసి ఏడాదిన్నర కావస్తుంది. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధానంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి వేదికగా ప్రకటించింది.కాగా అనుకున్నట్లుగానే జీవో జారీ చేసినా అది రాజ్యాంగ విరుద్ధమని కొందరు కోర్టును ఆశ్రయించడంతో ఎంపిటీసి, జడ్పిటీసీ ఎన్నికలకు బ్రేక్ పడింది. కాగా నవంబర్‌లో గ్రామపంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల ఎన్నికను ప్రభుత్వం నిర్వహించింది. మూడు దశలలో ఎన్నికలు నిర్వహించింది. కాగా ఈ నెల 22న రాష్ట్ర వ్యాప్తంగా నూతన సర్పంచులు, (మిగతా 2లో)




### హార్ట్ఎటాక్ ముసుగులో
# పక్కా ప్లాన్ హత్య

## - భార్యతో పాటు ఆరుగురు అరెస్టు

**సూర్య మాక్లూర్**

నిజామాబాద్ డివిజన్ మాక్లూర్ మండలం బోర్గాం (కే) గ్రామంలో ఇటీవల జరిగిన అనుమానాస్పద మృతి కేసు సంచలన మలుపు తిరిగింది.హార్ట్ఎటాక్‌గా చిత్రీకరించి అంత్యక్రియలు నిర్వహించిన ఘటనలో, అది ముందస్తుగా పన్నిన హత్య అని పోలీసుల లోతైన దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది.మృతుడు పల్లటి రమేశ్ (35)ను అతని భార్య పల్లటి సౌమ్య ఏ పందుల అరుణలత తన ప్రియుడు నాలేశ్వర్ దిలీప్‌తో కలిసి హత్య చేయించినట్లు తేలింది. భర్త అడ్డుగా మారు తున్నాడని భావించిన భార్య, అక్రమ సంబంధాన్ని కొనసాగించేందుకు సుపారీ గ్యాంగ్‌ను ఆశ్రయించి రూ.35 వేల నగదును సుపారీగా ఇచ్చినట్టు దర్యాప్తులో బయటపడింది.హత్యకు ముందు మృతుడికి నిద్ర మాత్రలు కలిపిన నీళ్లు ఇచ్చి అతన్ని గాఢ నిద్రలోకి జార్చారు. ఆ తర్వాత దిండు, టవల్‌తో నోరుఉముక్కు నొక్కి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం కుటుంబ సభ్యులను హార్ట్ఎటాక్ అంటూ నమ్మించి అదే రోజు అంత్యక్రియలు నిర్వహించారు.మృతుడి మెడపై అనుమానాస్పద గాయాలపై వచ్చిన ఫిర్యాదు తో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు. మృతదేహాన్ని (మిగతా 2లో)



### తనిఖీల్లో గంజాయి పట్టివేత ప్రజారక్షణే
# కామారెడ్డి పోలీసుల లక్ష్యం

- నేరస్థులకు భయం ప్రజలకు భరోసా
- గంజాయి రవాణాను భగ్నం చేసిన పోలీసు సిబ్బందిని అభినందించి క్యాష్ రివార్డు అందజేసిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా నేర నియం త్రణ, ప్రజల భద్రత లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ కవచ్ కార్యక్రమం గణనీయమైన ఫలి తాలను ఇస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా అంత రాష్ట్ర దొంగతనాలు, (మిగతా 2లో)

### పాత నేరస్తుల్లో సర్వవర్తన కలుగకుంటే
# రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం



## - ఏఎస్పి చైతన్యరెడ్డి

**సూర్య- బిక్కనూర్**

పాత నేరస్తుల్లో మార్పు రాకుంటే రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని, అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి హెచ్చరించారు. ఆదివారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రామేశ్వరపల్లి, జంగంపల్లి గ్రామాలలోని గతంలో వివిధ దొగతనం, చీటింగ్ కేసులలో సంబంధం ఉండి సస్పెక్ట్ షీట్ ఓపెన్ చేయబడిన వ్యక్తులను, (మిగతా 2లో)

# పట్టణంలో పట్టు ఎవరిది..?

(మొదటి పేజి తరువాయి)

పాలకవర్గం చేత ప్రమాణస్వీకారం చేయించారు. అయితే కాంగ్రెస్ అధికార పార్టీకి మెరుగైన ఫలితాలు వచ్చాయి. అలాగే అటు ప్రతిపక్ష బీఆర్ఎస్, ఇటు బీజేపీలు సైతం సత్తాను చాటుకున్నాయి. దీంతో అధికార కాంగ్రెస్ మరింత సత్తాను చాటుకునేలా ప్రయత్నాలు చేస్తుంది. అయితే పార్టీ గుర్తులతో నిర్వహించే ఎన్నికలు కావడం బీసీలకు ఇస్తామన్న 42 శాతం రిజర్వేషన్ల అమలు సాధ్యమయ్యేలా కాకపోవడంతో కాంగ్రెస్ అధికార పార్టీ పార్టీ పరంగా బీసీలకు అవకాశాలను ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. ఇప్పుడు పురపాలక ఎన్నికల దిశగా అడుగులు వేస్తోంది ఇప్పటికే ఓటర్ జాబితాలో సవరణ థాంక్యు ప్రారంభమవడం ద్వారా క్రమంగా వేడెక్కుతుంది. దాదాపు చాలా కాలంగా ఎన్నికలు లేకుండా కొనసాగుతున్న మున్సిపాలిటీలు కార్పొరేషన్లలో రాజకీయ చైతన్యం తిరిగి పుంజుకుంటుంది పురపాలక ఎన్నికలు స్థానిక రాజకీయానికి కాదు రాష్ట్ర రాజకీయాలకు కూడా దిశా నిర్దేశంగా నిలువలు ఉన్నాయి మున్సిపల్ చైర్మన్ కార్పొరేషన్ మేయర్ పీఠాల కోసం ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచి వ్యూహాత్మకంగా కసరత్తు ప్రారంభించాయి టికెట్ల ఎంపిక కుల సమీకరణాలు స్థానిక నాయకత్వంపై దృష్టి పెట్టడం మొదలైంది.

**- గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం పట్టణ రాజకీయాల్లో పెరిగిన వేడి....**

ఓటర్ జాబితాల సవరణతో మొదలైన ఎన్నికల కసరత్తు ఏడాది తర్వాత ఎన్నికల బరిలోకి మున్సిపాలిటీలు కార్పొరేషన్లు ఎన్నికల బరిలోకి మున్సిపాలిటీలు కార్పొరేషన్లు మున్సిపల్ చైర్మన్ మేయర్ బీటాలపై ఒక స్పందియండి అధికార పార్టీ కాంగ్రెస్ పాలనపై ప్రజాభిప్రాయ పరీక్ష జరుగుతుంది పట్టణాల్లో పట్ట సాధించేందుకు బిజెపి విహాత్మకంగా పావులు కదుపుతుంది. ఎమ్మెల్యేలకు ప్రకాష్ ప్రతిష్టాత్మకంగా మారిన పురపాలక పోరు ప్రతిష్టాత్మకంగా పావులు కలుపుతున్నారు స్థానిక సమస్యలపై ఓటర్ల తీర్పు కీలకమని హెూటలను ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నాలు అప్పుడే ప్రారంభమయ్యాయి ప్రధాన పార్టీలకు అగ్ని పరీక్ష గా మారిన పురపాలక ఎన్నికలు. ఈ ఎన్నికల్లో ఎవరు పై చేయి సాధిస్తారు అనేది ప్రజల నాడి ఏ విధంగా ఉంటున్నానని ప్రజా నాయకులు సైతం తలలు పట్టుకుంటున్నారు. ఏది ఏమైనా పౌరపాలిక ఎన్నికల్లో సమాధానం తమ తమ పార్టీల పరిధిలో అంచనాలు వేసుకుంటున్నారు. దీంతో సెకండ్ కేడర్ నాయకులు హైదరాబాద్ చుట్టు ప్రదక్షణలు ప్రారంభమయ్యాయి. సీటు తమకంటే తమకు పోటా పోటీగా కార్యకర్తలతో మెజార్టీలు తమ నాయకుల దగ్గర చూయించుకుంటున్నారు. ఎమ్మెల్యేలు గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయించేందుకు మొగ్గు చూపుతున్నారు.

## తనిఖీల్లో గంజాయి పట్టివేత ప్రజారక్షణే కామారెడ్డి పోలీసుల లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

రోడ్డు ప్రమా దాలు తగదల, గంజాయి రవాణా వంటి అక్రమ కార్యకలాపాలను అరిక ట్టడంతో పాటు జిల్లాలో నేరలను అదుపులోకి తీసుకువస్తున్నారు. ఈ క్రమంలో రాత్రి వేళల్లో జిల్లా వ్యాప్తంగా ప్రతీ వాహనం కూడా తనిఖీ చేయబడుతున్నాయి.ఆపరేషన్ కవచ్ లో భాగంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సన్నపల్లి చౌరస్తా వద్ద రాత్రి సమయంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ బృందం అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడం జరిగింది. ఈ క్రమములో హైదరాబాద్ వైపు వెళ్తున్న ఆటోను కూడా ఆపి అనుమానంతో పూర్తిగా తనిఖీ చేయగా అందులో ఏర్పడకుండా దాచిన గంజాయిని గుర్తించారు. వెంటనే ఆటోలో గంజాయిని తరలిసుతున్న ముగ్గురు నిందితులను పట్టుకొని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ నందు అప్పగించగా, దేవునిపల్లి పియస్ అధికారులు వారిపై కేసు నమోదు చేసి ముగ్గురు నేరస్తులను అరెస్టు చేయడం జరిగింది. రాత్రి తీవ్ర చలిలోనూ విధులు నిర్వహిస్తూ అప్రమత్తతతో వ్యవహరించి గంజాయి రవాణా చేస్తున్న నేరస్తుల పట్టివేతలో కీలక పాత్ర పోషించిన 6 గురు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించి క్యాష్ రివార్డుతో సత్కరించడం జరిగింది. వారి వివరాలు: 1. ఎల్. నరసయ్యఏఎస్ఐ, దేవునిపల్లి2. సుబ్బారెడ్డి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్3. రెడ్డి నాయక్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్4.సంతోష్ ఏఆర్ కానిస్టేబుల్ 5. బలరాం ఏఆర్ కానిస్టేబుల్ 6. భూపతి (హెూమ్ గార్డ్ ఉ దేవునిపల్లి పీఎస్)ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ,ప్రజల భద్రతే పోలీస్ శాఖ యొక్క ప్రధాన బాధ్యత అని తెలిపారు. రాత్రి సమయంలో చలిని కూడా లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం ప్రతిరోజూ జిల్లా వ్యాప్తంగా రాత్రి సమయములో కూడా ముఖ్యమైన ప్రాంతాలను గుర్తించి ఆపరేషన్ కవచ్ ద్వారా వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగానే నర్సన్నపల్లి వద్ద తనిఖీ చేయగా గంజాయి పట్టివేత జరిగిందని పేర్కొన్నారు.జిల్లాలోని పోలీస్ సిబ్బంది పూర్తిస్థాయిలో విధులు నిర్వహిస్తూ నిబద్ధతతో పనిచేయడం ఎంతో సంతోషకరమని, విధి నిర్వహణలో చాకచక్యంగా వ్యవహరిస్తూ నేరస్తుల ప్రతీకదలికపై కఠినంగా వ్యవహరిస్తున్నారని ప్రశంసించారు. నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తే గౌరవం, గుర్తింపు, రివార్డులు వాటంతట అవే వస్తాయని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. జిల్లాలో విధి నిర్వహణలో ఉత్తమంగా పని చేసే పోలీస్ సిబ్బందికి తగిన అవార్డులు, రివార్డులు ఇకపై కూడా తప్పకుండా అందజేయబడ తాయని జిల్లా ఎస్పీతెలిపారు.జిల్లాలో గంజాయి, దొంగతనాలు మరియు ఇతర అక్రమ కార్యకలాపాలను అణచివేయడానికి జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు కొనసాగిస్తుంది. ప్రజలు కూడా పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు విజ్ఞప్తి చేశారు.

### సొంత డబ్బులతో గ్రామ వాసి కి పింఛన్ అందించిన
## వెల్లుట్ల గ్రామ సర్పంచ్ పటేల్ సాయిలు

సూర్య ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామానికి చెందిన బీద మంగలి రమేష్ కు గ్రామ నూతన సర్పంచ్ పటేల్ సాయిలు చేయూత నందించారు.... ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు బధిరుడైన మంగలి రమేష్ కు ప్రభుత్వం నుంచి ఫించన్ మంజూర్ అయ్యేంత వరకు తన స్వంత నిధుల నుంచి (కష్టార్జితం) నేడు 2వేల రూపాయలను ఇస్తానన్న మాట ప్రకారం అందజేశారు. బధిరు డైన (మూగ) రమేష్ కు ఒక కుమారుడు ఉన్నాడని, భార్య ఇటీవలే మృతి చెందడం జరిగిందని, తండ్రి కుమారులు తప్ప ఆ ఇద్దరికి ఎవ్వరు లేక పోవడం గమనార్హం. ప్రతి నెల 5వ తేదీ లోపు 2వేల రూపాయలు రమేష్ కి ఇవ్వడం జరుగుతోందని వెల్లడించారు. తనపై నమ్మకంతో సర్పంచ్ గా గెలిపించిన వెల్లుట్ల గ్రామ ప్రజలకు ఎల్లవేళల రుణపడి ఉంటానని, సర్పంచిగా 5 ఏళ్ల పాటు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి తన శాయా శక్తుల అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. గ్రామ ప్రజల అభిమానం ఎల్లవేళల ఇలాగే ఉండాలని , గ్రామ అభివృద్ధికి మరింత శక్తిని ఇవ్వాలని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తున్నా అని సర్పంచ్ పటేల్ సాయిలు పేర్కొన్నారు.



## కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బీజేపీ సీనియర్ నాయకుడు పైడి ఎల్లారెడ్డి

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి



హైదరాబాద్ తన నివాసంలో కామారెడ్డి జిల్లాకు చెందిన బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు, ప్రముఖ శాస్త్రవేత్త డా. పైడి ఎల్లారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాదంత రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కాంక్షస్తూ, ప్రజా సంక్షమాలలో భాగస్వామ్యం కావాలని కిషన్ రెడ్డి తెలిపినట్లు ఆయన వివరించారు.

## కంచర్ల గ్రామంలో నూతన మోటారు బిగింపు

సూర్య- బిక్కనూర్



మండలంలోని కంచర్ల గ్రామంలో ఐదవ వార్డులో గత సంవత్సర కాలంగా ఐదవ వార్డులో బోరు మోటర్ చెడిపోయి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న సర్పంచ్ గొల్ల అరుణ స్వామి యాదవ్, వార్డు సభ్యుడు పోలు నరేందర్ కాలనీ వాసులకు ఇచ్చిన హామీ మేరకు ఆదివారం బోరు మోటర్ కు మరమ్మత్తు పనులు చేపట్టి బిగించారు. దీంతో కాలనీలో నీటి ఎద్దడి తీరింది. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బోర్ మోటార్ బిగించిన వార్డు సభ్యుడు నరేందర్, సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు, కాలనీవాసులు ఉన్నారు

## పాత నేరస్తుల్లో సర్పవర్తన కలుగకుంటే రౌడీ షీట్ ఓపెన్ చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

వారి ఇండ్ల వద్దకు వెళ్లి తనిఖీలు చేపట్టారు. ప్రస్తుతం వారు చేస్తున్న కార్యకలాపాలు, పనుల వివరాలు సేకరించారు. పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా వేసి ఉంచాలని ఎస్సై కి సూచించారు. భవిష్యత్తులో నేరాలు చేస్తే వారిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని వివరించారు.ఇకనుండి అయినా వారిలో మార్పు వచ్చి సత్రప్రవర్తన కలిగిన వ్యక్తులపై హిస్టరీ షీట్ తొలగించబడుతుందని తెలిపారు, ఏఎస్పీ వెంట ఎస్.ఐ ఆంజనేయులు ఉన్నారు.




## హార్ట్ఎటాక్ ముసుగులో పక్కా ప్లాన్ హత్య

(మొదటి పేజి తరువాయి)

పునఃతవ్వకం చేసి పోస్టుమార్టం నిర్వహించడంతో హత్య జరిగినట్లు స్పష్టమైంది. సాంకేతిక ఆధారాలు, కాల్ డేటా, విచారణలో నిందితుల కుట్ర మొత్తం బయటపడింది.ఈ కేసులో మృతుడి భార్యతో పాటు ఆమె ప్రియుడు, అతని తమ్ముడు మరియు సుపారీ గ్యాంగ్ సభ్యులు కలిపి ఆరుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. నిందితుల నుంచి నిద్ర మాత్రలు, హత్యకు ఉపయోగించిన దిండు, టవల్, రూ.35 వేల నగదు, స్కూటీ, ఐదు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును నిజామాబాద్ డివిజన్ ఏసీపీ ఎల్. రాజా వెంకట్ రెడ్డి పర్యవేక్షణలో మాక్లూర్ పోలీసులు విజయవంతంగా ఛేదించగా, నిందితులను పట్టుకున్న పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

## టర్కీలో గుండెపోటుతో వేల్పూర్ వాసి మృతి

సూర్య వేల్పూర్



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గము వేల్పూర్ గ్రామానికి చెందిన జెల్లా అనిల్ శనివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడని స్థానికులు తెలిపారు. బతుకుతెరువు కోసం టర్కీ దేశానికి వెళ్లాగా కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోగా, ఆ ప్రమాదంలో తన తండ్రిని కోల్పోయాడు. కొద్దిరోజులకే అతడు మృతి చెందడంతో కుటుంబంలో విషదం నెలకొంది.కాగా అక్కడి నుంచి మృతదేహం రావాల్సి ఉంది.మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## జనవరి 6న కోకో బాయ్స అండ్ గర్ల్స ఎంపిక.

సూర్య కామారెడ్డి టౌన్.

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఖో ఖో సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ టోర్నమెంట్ మరియు ఎంపికలను తేదీ 06-01-2026 మంగళవారం రోజ్నూనూ బాయ్స్ కామారెడ్డి లో నిర్వహించడం జరుగుతుంది. ఇందుకుగాను ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు ఇండెక్స్ 215 కన్న తక్కవ గా 2 ఖీవఎతీఋతీఎ 2026 నాటికి 14 ఎఋతీం కన్న తక్కువగా ఉన్న క్రీడాకారులు ఒరిజినల్ బోనాఫైడ్ లో పెన్ నంబర్ తో తీసుకొని ఉదయం 9 గంటల లోపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగేశ్వరరావుకి రిపోర్ట్ చేయాలి,ఈ టోర్నమెంట్ మరియు సెలక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపిక అయిన క్రీడాకారులు 18-01-26 నుండి 20-01-26 వరకు నారాయణ్ పెట్, మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించనున్న 35వ రాష్ట్రస్థాయి సబ్ జనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ ఖో ఖో పోటీలలో పాల్గొనడం జరుగుతుంది.నోట్: ఎంట్రీలను రేపు తేదీ 5 జనవరి 2026 సాయంత్రం ఐదు గంటల లోపు ఇవ్వాలి.వివరాల కొరకు సంప్రదించవలసినదిగా జనరల్ సెక్రెటరీ అతికుల తెలియజేశారు 8555996271, 9494259901.

# టీజీబి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలి

**సూర్య వేల్పూర్**


ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై శనివారం కళా జత ప్రోగ్రాం నిర్వహించారు. బ్యాంక్ అందిస్తున్న సేవలు, టీజీబీ బ్యాంక్ ఆవశ్యకత గురించి పాటల రూపంలో కళాకారులు వివరించారు. ఈ సందర్భంగా బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ మాట్లాడుతు ప్రస్తుతం ప్రతి ఒక్కరు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలి అన్నారు ఖాతా దారులకు పొదుపు అవసరం మరియు డిజిటల్ లావాదేవీలు వాటి ప్రయోజనా లు మరియు రుణాల



యొక్క అవగాహన గృహ మరియు కారు, ట్రాక్టర్ రుణాలు పంట రుణాలు సకాలంలో చెలించి ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీ పొందాలి అని తెలుపందం జరిగింది అలాగే సెంట్రల్ ప్రభుత్వం ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా మరియు ప్రధాన మంత్రి సురక్ష భీమా, అటల్ పెన్షన్ యోజన వంటి పథకలు మన బ్యాంక్ అందుబాటులో వున్నాయి ఖాతా దారులకు తెలుపదం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బేల్దారు నవీన్ మరియు ఉప సర్పంచ్ తెడ్డు గోవర్ధన్ బ్యాంక్ సిబ్బంది అకౌటెంట్ హితేష్ ఫీల్డ్ ఆఫీసర్ విజయ్ కుమార్ క్యాషియర్ పూర్ణ చందర్ సిబ్బంది నరేష్ ఐకేపీ సిబ్బంది మాణిక్ రావు ఖాతా దారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ లక్ష్మరెడ్డి 60,వివాహ మహోత్సవానికి శాలువాతో సత్కారంచేసిన విశ్రాంత ఉద్యోగ సంఘం ప్రతినిధి గడ్డం బాల్రెడ్డి...!

**సూర్య ఎల్లారెడ్డి**




ఆదివారం న సీనియర్ విశ్రాంతి ఉద్యోగ సంగం ప్రతి నిది డాక్టర్ లక్ష్మరెడ్డి 60 వ వివాహ మహోత్సవ సభ కు హాజరు అయినా విశ్రాంత ఉద్యోగ సంగం ప్రతి నిధులు గడ్డం బాల్ రెడ్డి అసోసియేషన్ అధ్యక్షులు కామారెడ్డి జిల్లా. విశ్రాంతి ఉద్యోగసంగం ఎల్లారెడ్డి శాఖ అధ్యక్షులు. ఆకుల కిష్టయ్య. ప్రధాన కార్యదర్శి డి కృష్ణ మూర్తి. ఏ నారాయణ రెడ్డి. రాజి రెడ్డి. కిష్టయ్య. పోశెట్టి. గంగారాం గార్లు డాక్టర్ లక్ష్మరెడ్డి గారికి నాగిరెడ్డి పేట్ లోని వారి స్వగృహంలో కి వెళ్లి శాలువాతో సన్మానం చేసి పూల బొకే తో సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ సంఘం ప్రతినిధి బాల్రెడ్డి , ఆకుల కిష్టయ్య, మాట్లాడుతూ ఉద్యోగ విరమణ తర్వాత 60 వ ఏట వివాహ మహోత్సవ కార్యక్రమాన్ని చేసుకోవడం చాలా అదృష్టకర మని వారికి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఏ నారాయణరెడ్డి, రాజిరెడ్డి, కిష్టయ్య, పోశెట్టి, గంగారాం, వారితోపాటు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులను అభినందించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**

గత నెల 11వ తేదీన జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసికట్టు గా కృషిచేసి మండలం లో 13 సర్పంచ్ స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం



చేస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులను షబ్బీర్ అలీ సన్మానించారు. రానున్న మున్సిపల్, జడ్పి టిసి ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు నకు కృషి చేయా లని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చెప్పారు. ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను మర్యాదపూర్వ కంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షడు భీమ్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షడు సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షడు శ్రీరామ్ వెంకటేష్, పార్టీ పట్టణ అధ్యక్షడు అందే దయా కర్ రెడ్డి, నాయకులు జనార్ధన్ రెడ్డి, నీలా ఆంజనేయులు, విజయ్ కుమార్ గౌడ్, పున్న అఖిల్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎస్సై ని మర్యాదపూర్వకంగా కలిసిన బంజారా తండా సర్పంచ్

**సూర్య నాగిరెడ్డిపేట్**



ఇటీవల నూతనంగా ఎన్నికైన మండలంలోని బంజారా తాండ గ్రామ సర్పంచ్ దారావత్ సురేష్, ఉపసర్పంచ్ పోతుల భూమయ్య,లు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై భార్గవ్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుప్పం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఎస్సై వారిని శాలువాతో సన్మానించి శుభకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారా తండా నాయకులు లింబ్య, లక్ష్మణ్, బన్సీ, జైసింగ్ రాజశేఖర్, సంతోష్ తదితరులు ఉన్నారు.

## పోచారంను సత్కరించిన మైనార్టీ సోదరులు

**సూర్య బాన్సువాడ రూరల్**



బాన్సువాడ 13వ వార్డు పరిధిలోని ఎల్లయ్య చెరువు సుందరీకరణ పనుల ప్రారంభం సందర్భంగా బాన్సువాడ అభివృద్ధి ప్రదాత, మాజీ మంత్రి వర్యులు, మాజీ శాసనసభ స్పీకర్ శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ విచ్చేశారు. ఈ సందర్భంగా టీచర్స్ కాలనీ యువ నాయకుడు ఎండి. గౌస్ ఆధ్వర్యంలో ఆయేషా సిద్దిక్ మదర్సా మరియు మస్జిద్ ఇన్‌చార్జ్ హాఫీజ్ మౌలానా సయ్యద్ ఈసా సాహెబ్ ఆయేషా సిద్దికు మస్జిద్, మదర్స అభివృద్ధి కోసం విజ్ఞప్తి చేయగా, వారు స్పందించి రూ.10 లక్షల నిధులను మం జూరు చేయడం జరిగింది.దీనికి కృతజ్ఞతగా మైనార్టీ నాయకులు పోచారం శ్రీనివాస్రెడ్డిని శాలువా పూల మాలతో ఘనంగా సత్కరిం చారు.ఆదివారం టీచర్స్ కాలనీ యువ నాయకులు మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి, ఇటీవల మక్కా యాత్ర నుండి తీసుకొచ్చిన పవిత్ర జమ్‌జమ్ నీరు మరియు మహ్రూమ్ ఖర్జూర పండ్లను అందజేసి సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మస్జిద్ మరియు మదర్సా ఇన్‌చార్జ్ హాఫీజ్ సయ్యద్ ఈసా సాహెబ్తో పాటు, కాలనీ వాసులు సయ్యద్ రసూల్ సాహెబ్, ఇస్మాయిల్, యూనుస్, సిరాజ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకారుడు ఖాసీం కు ఘన సన్మానం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన గెస్ట్ అధ్యాపక చిత్రకారుడు ఖాసీం కు ఆదివారం జిల్లా కేంద్రంలోని మైండ్ స్పేస్ ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ట్రైంగ్ ఇనిస్ట్యూట్ అధ్యాపకులు షాలువ కప్పి ఘనంగా సత్కరించారు.వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనంపై 6 రోజులు శిక్షణ తరగతులు నిర్వహించి మంచి నైపుణ్యాల్ని చిత్రలేఖనంలో ప్రదర్శన ఇచ్చిన అతనిని శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో అభినందిచారు. అతనితో పాటు ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు సాయికుమార్ ను కూడ మైండ్ స్పేస్ ఇనిస్ట్యూట్ డైరెక్టర్ కొడిప్యాక సత్యనారాయణ,మరిపల్లి స్వామి గౌడ్ లు అభినందిస్థు ఘనంగా సన్మానించారు.ఈ సన్మాన కార్యమంలో విద్యార్థులు,అధ్యాపకులు పాల్గొన్నారు.

## గ్రామ ఆర్యక్షత్రియ సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామ ఆర్యక్షత్రియ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షనిగా చిన్నోల్ల రామకృష్ణారావు, ఉపాధ్యక్షనిగా నిట్టు గోపాల్ రావు, ప్రధాన కార్యదర్శిగా ఇస్రోజివాడి బాపురావు, సహాయ కార్యదర్శిగా చిన్నోల్ల రాజేందర్ రావులను ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ, సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నిహారిక సన్మానించిన నూతన పాలకవర్గ సభ్యులు

**సూర్య రాజంపేట**



రామారెడ్డి మండలంలోని మోషన్‌పూర్ గ్రామానికి చెందిన నిహారిక అండర్ ఉ14 ఖో ఖో జాతీయ జట్టుకు ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా మారింది. ఈ సందర్భంగా ఆదివారం మోషన్‌పూర్ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో విద్యార్థిని నిహారికను ఘనంగా సన్మానించారు. గ్రామ సర్పంచ్ జార లక్ష్మ రాజయ్య, ఉప సర్పంచ్ వంగ సంతోష్ పాల్గొని నిహారికకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. క్రీడల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చిందని ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షంచారు. గ్రామస్తులు, యువకులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## నూతన సర్పంచు కు సన్మానం

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల కేంద్రంలో ఆదివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్‌ను కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వర్తక సంఘ సభ్యులు సర్పంచ్ శ్రీకాంత్‌కు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధికి తమవంతు సహకా రం అందిస్తామని, వర్తకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. స్పందించిన సర్పంచ్ శ్రీకాంత్ మాట్లాడుతూ, వ్యాపారుల అభివృద్ధి, గ్రామంలో మౌలిక సదుపాయాల మెరుగుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిరాణా వర్తక సంఘ నాయకులు, వ్యాపారులు, పాల్గొన్నారు.

## నీటి సమస్యను తీర్చిన సర్పంచ్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామంలో ఆదివారం గ్రామ సర్పంచ్ దివిటి రమేష్ బోరు మోటర్ బిగించి నీటి సమస్యను తీర్చారు. మాలవాడలో గత కొద్ది రోజులుగా త్రాగునీటికి ఇబ్బందులు ఉండడంతో గతంలో బోరు వేసి మోటర్ బిగించక పోవడంతో కాలానీవాసుల కోరిక మేరకు నూతన మోటర్ బిగించి నీళ్లు ఇవ్వడం జరిగిందాన్నారు.నీటి సమస్యను తీర్చిన సర్పంచ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. 5,6,8,9,వార్డుల్లో సర్పంచ్ వార్డ్ మెంబర్లతో కలిసి ఇంటింటికి తిరుగుతు నీళ్లు వస్తున్నాయా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ లత విట్టల్,వార్డ్ సభ్యులు కర్రే సామ్రాట్, సాతేల్లి సాయిలు,బాసు చంద్రం,తలారి శ్రీనివాస్,బాసు సాయిలు,బండారి హేమలత వెంకటరెడ్డి,బాసు పోశవ్వ, కాలనీవాసులు,పాల్గొన్నారు.

## లేబర్ కోడులు రద్దు చేయాలి

**సూర్య మోపాల్**

కార్మికులకు నష్టం కాలుగించేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్ లను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. మంచిప్పాలో ఏర్పాటు చేసిన గ్రామ సమన్వయ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడురు. ఈ నెల 19న జిల్లా కేంద్రంలో తల పెట్టిన నిరసన, ర్యాలీ ప్రదర్శన సభకు కార్మికులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# మండల ఉపసర్పంచుల ఫోరం కమిటీ ఎన్నిక

## -మండల అధ్యక్షులుగా ఏకార్ పాషా

**సూర్య రెంజల్**


మండల ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులుగా సాటాపూర్ ఉప సర్పంచ్ ఎకర్ పాషా ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో మండల ఉప సర్పంచ్ ల ఫోరం నూతన కమిటీ ఎన్నిక సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాటాపూర్ ఉప సర్పంచ్ ఎకర్ పాషా ను అధ్యక్షులుగా, గౌరవ అధ్యక్షులుగా కుద్దుస్ ను (తాడిబిలోలి) ఉపాధ్యక్షులుగా సి.మానస రెడ్డి (రెంజల్), శ్రీనివాస్ గౌడ్ (కునేపల్లి), ప్రధాన కార్యదర్శిగా పి. చరణ్ సింగ్




(దండిగుట్ట), కార్యదర్శి ఎం.నాగేష్ (కందకుర్తి), సలహాదారులు జాదవ్ సుశీల (వీరన్న గుట్ట తండా), సభ్యులుగా కరీంముద్దీన్ (బోర్గం), అఫ్జల్ ఖాన్ (పేపర్ మిల్), లతా బాయ్ (కిసాన్ తాండ), ఉత్తం(మౌలలితాండ),షహనా బేగం (వీరన్న గుట్ట), సుభద్ర, రాణి, వందన, శ్రీకాంత్, జ్యోతి, ఉప సర్పంచ్లతో కలిసి కమిటీని ఏకగ్రీవ ంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు మాట్లాడుతూ... ఉప సర్పంచ్ సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్ పాత్రతో గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల ఉప సర్పంచులు, సభ్యులు పాల్గొన్నారు.

# సర్పంచ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ సలహాదారు

**సూర్య- బిక్కనూర్**



పట్టణ సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్ ను దంపతులను ప్రభుత్వ సలహా దారు షబ్బీర్ అలీ ఆదివారం పరామర్శించారు. సుదర్శన్ అల్లుడు నరేష్ ఈనెల 1వ తేదీన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. చిన్న వయసులో నరేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం తనను బాధించిం దని, గుండె నిబ్బరంతో ఉండాలని రేఖ దంపతులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిం చారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ వెంట టీపీసీసీ జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్ర కరణ్ రెడ్డి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి పార్టీ నాయకులు ఉన్నారు

# ఉపాధ్యాయ సమస్యలపై టీపిటిఎఫ్ నిరంతర పోరాటం

## - టి పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**

ఉపాధ్యాయ సమస్యలపై టీపీటీఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోటీపీటీఎఫ్ జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు సకినాల అనిల్ కుమార్, విశిష్ట అతిథిగా సీనియర్ ఫెడరేషన్ నాయకులు టి హనుమాండ్లు హాజరై టిపిటిఎఫ్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సమస్యలు వాటి పరిష్కారం కోసమని ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవా లని ఉద్దేశంతో కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ



ఉపాధ్యాయుల సమస్యల కోసం పోరడుతూ గతంలో పప్పు, అన్నం లాంటి ఎన్నో కార్యక్ర మాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఫెడరేషన్ సీనియర్ నాయకులు హన్మాండ్లు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఫెడరేషన్లో అంకితభావంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై టీపీటీఫ్ ఎప్పుడూ పోరాడుతుంద న్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల శ్రీనివాస్ రెడ్డి,మాట్లాడుతూ అంకితభావంతో పనిచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ సీనియర్ నాయకులు కందుకూరి శ్రీనివాస్, లచ్చయ్య, అంజయ్య, వెంకట్రాం రెడ్డి, అశోక్ కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వి శంకర్, జిల్లా ఉపాధ్య క్షలు నళిని దేవి, జిల్లా కార్యదర్శులు నరేందర్, నాగభూషణం, లక్ష్మ శ్రీవాణి, మంగమ్మ, హిరణ్మయి, మీనా భూషణ్, మాచారెడ్డి ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రాజంపేట బాధ్యులు సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప అన్నప్రసాదం కు విరాళం

**సూర్య కామారెడ్డి టౌన్**

ఓం శ్రీ స్వామియే శరణమయ్య ప్పశ్రీ అయ్యప్ప అన్న ప్రసాద సేవ సమితికి అయ్యప్ప స్వాముల అన్న ప్రసాదము కొరకు 31,118/- రూపాయలు విరాళమును అన్న ప్రసాద ధాత తాళ్లపల్లి అపర్ణ-దేవరాజ్ గౌడ్ గార్లు సమర్పించి నారు వారికి వారి కుటుంబ



సభ్యులకు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకు డైన శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు నిత్య ఆరోగ్య సిరి సంపదలు కలిగించాలని ప్రార్థిస్తున్నాము కృతజ్ఞతలతో.......శ్రీఅయ్యప్ప అన్నప్రసాద సేవాసమితి అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మరియు శ్రీఅయ్యప్ప సేవా సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రైతులకు అవగాహన

## - ఏవో అనిల్ కుమార్

**సూర్య ఎల్లారెడ్డి**




గ్రామీణ రైతుల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందిం చడం, మట్టి ఆరోగ్యాన్ని పరిరక్షంచడం, పర్యావరణ సమతుల్యతను కాపాడడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నేషనల్ మిషన్ ఆన్ నేచురల్ ఫార్మింగ్ పథకం పై తిమ్మారెడ్డి గ్రామ మహిళా సర్పంచ్ బుజ్జన్న గారి అనసూయ గంగారెడ్డి ఆధ్వర్యంలో సమా వేశాన్ని నిర్వహించారు అవగాహన లో ఇన్చర్జి వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ రైతులతో మాట్లాడతూ రసాయన ఎరువులు, పురుగుమం దుల వినియోగాన్ని తగ్గించి సహజ వనరుల ఆధారిత వ్యవసాయం చేయ డం ద్వారా కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా సహజ వ్యవసాయ విధానాలు, జీవామృతం , ఘనజీవామృతం తయారీ విధానాలు, దేశీ ఆవుల ప్రాముఖ్యత, మట్టిలో సూక్ష్మజీవుల పాత్ర, పంట వ్యయాలు తగ్గించి లాభాలు పెంచుకునే మార్గాలు వంటి అంశాలపై రైతు లకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి, సైంటిస్ట్ రేవంత్ నాథన్ ,ఏఈఓ రాజా గౌడ్, గ్రామ సర్పంచ్ బుజ్జిగారి అనసూయ గంగారెడ్డి, తిమ్మారెడ్డి తాండ సర్పంచ్ కోలా రాములు నాయక్ , తిమ్మారెడ్డి ఉప సర్పంచ్ గంగమని శ్యామ్ రావు, కృషి సఖీలు, మాజీ సర్పంచులు కృష్ణారెడ్డి, గోలి వసంతం, మహమ్మద్ అలీ, గ్రామ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఏడు పాయల వనదుర్గ వాహిని వద్ద ప్రత్యేక పూజలు

## - బిజెపి పట్టణ మహిళ మోర్చ పట్టణ అధ్యక్షురాలు మ్యతరి సుజాత శ్రీనివాస్

**సూర్య ఎల్లారెడ్డి**

ఆదివారం ఏడుపాయలలో కొలువైన వనదుర్గవాహిని అమ్మవారిని ఎల్లారెడ్డి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు మ్యాథరి సుజాత శ్రీనివాస్ దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పోటెత్తిన భక్తులతో పాటు మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి మొక్కులు మొక్కున్నారు వనదుర్గా వాహిని నీ ఆదివారం పురస్కరించుకుని ఏడుపాయల



వనదుర్గా భవానీమాత ను దర్శించుకోగా అక్కడి వేద బ్రాహ్మణులు అమ్మవా రిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా దూర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించు కున్నారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా మంజీరా నదిలోని వివిధ పాయల్లో పుణ్యస్నానాలు చేసి దుర్గామాతను దర్శించు కున్నారు. అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చనలు, తలనీలాలు, బోనాలు సమర్పించారు. అమ్మవారి సన్నిధిలో విందు భోజనాలతో బంధు బలగంతో సందడి చేశారు. వేద పండితులు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు

# ఏడుపాయల అమ్మ వారిని దర్శించాడానికి పాద యాత్ర చేపట్టిన రుద్రారం సర్పంచ్ సందిపారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి శాసనసభ్యులు ఎమ్మెల్యే మదన్మోహన్ ఆశీస్సులతో సర్పంచ్ ఎలక్షన్లో భారీ మెజారిటీతో గెలవడం తో రుద్రారాం గ్రామస్తులు ప్రతి ఇంటికి తల రూపాయి ఇచ్చి చందాలు వేసి గెలిపించడం తో ఏడుపాయల అమ్మ వారిని దర్శించుకోవడానికి మొక్కుబడిగా ఏడుపాయల కనకదుర్గమ్మ దగ్గరికి పాదయాత్రగా బయలుదేరామని ఆదివారం విలేకరులకు తెలిపారు ఈ పాదయాత్రలో రుద్రారం సర్పంచ్ గుడిపల్లి సందీప భగవత్ రెడ్డి అలాగే యువకుల తో పాటు పాదయాత్ర లో పాల్గొన్నారు

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ పూర్వ విద్యార్థుల - ఆచార్యుల మహాసమ్మేళనం



**సూర్య కామారెడ్డి టౌన్.**

కామారెడ్డి జిల్లా కేంద్రం స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్ కామారెడ్డి లో ఈరోజు అనగా 4/1 /2025 ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల- ఆచార్యుల మహా సమ్మేళనం ను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇందులో పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరిం చుకుంటూ, పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. పూర్వ విద్యార్థులు తమకు బోధించిన పూర్వాచా ర్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు చూపర్లను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ పథకమూరి శ్రీనివాస్ గారు (తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి) మాట్లాడుతూ సరస్వతీ శిశు మందిరాలంటే క్రమ శిక్షణకు మారు పేరని తెలిపారు మన సంస్కృతిని సంప్రదాయాన్ని కేవలం సరస్వతి శిశు మందిర్లోనే నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా శ్రీ విచ్చేసిన శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి గారు (ఉస్మానియా విశ్వవిద్యాల య పూర్వ తెలుగు విభాగాధిపతి) మాట్లాడుతూ మనమందరము సరస్వతి దేవి శిష్యులమని తెలిపారు. మనము ఇతరులకు సహాయం చేసే గుణాన్ని అల వాటు చేసు కోవాలని తెలి పారు. గొప్ప వ్యక్తుల యొ క్క జీవిత చరిత్రలు చద వాలని తెలిపారు. అన్ని దానాల కంటే ముఖ్యంగా విద్యా దానం గొప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీ శ్యామ్ సుందర్ గారు, శ్రీ రెడ్డి గారి హరీష్మన్ రెడ్డి గారు,కమిటీ సభ్యులు శ్రీ రణచత్ మోహన్ గారు, శ్రీ గంగారెడ్డి గారు, శ్రీ బొద్దు శంకర్ గారు,శ్రీ ముప్పారపు ఆనంద్ గారు, శ్రీ గీ రెడ్డి రాజిరెడ్డి గారు, పూర్వ విద్యార్థులు, పూర్వాచార్యులు పాల్గొన్నారు.